# యువ వెలుగు

యువ వెలుగు - ప్రజల వెలుగు | PRGI:- TGTEL/26/A6429 | తెలుగు దిన పత్రిక

www.yuvavelugu.com | Epaper.yuvavelugu.com | yuvavelugu tv

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : పి.మహేష్ గౌడ్ సంపుటి : 1 సంచిక : 24 శనివారం, సెప్టెంబర్ 26, 2026 , పేజీలు - 04 వెల: 2/-



యువ వెలుగు

తెలుగు దిన పత్రికలో పని చేయుటకు

రిపోర్టర్లు కావలెను

PRESS

మండలం | నియోజకవర్గం | జిల్లా

వారీగా రిపోర్టర్లు కావలెను

9908 502 602


# ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర

## గతంలో పలుమార్లు ఓటు వేసిన వారిని ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ

- అర్హులైన ఓటర్లకూ నోటీసులిస్తున్నారని విమర్శ
- సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలని డిమాండ్
- అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలన్న మహేశ్ గౌడ్



**హైదరాబాద్ :** అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. పౌరులకు నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ డిమాండ్ చేసినట్టుగా ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని అన్నారు. లేకపోతే వారిని ప్రభుత్వం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో పుట్టిన పౌరులకు, గతంలో పలుమార్లు ఓటు వేసిన వారికి కూడా నోటీసులు ఇస్తూ ఇబ్బంది పెడుతున్నారని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలని అన్నారు. నిజామాబా ద్‌లో గణేశ్ నిమజ్జనం అతిపెద్ద పండుగల్లో ఒకటని మహేశ్ కుమార్ చెప్పారు. గణనాథుడిని సాగనంపుతూ రాష్ట్రం వ్యవసాయం, ఆరోగ్యం, విద్య సహా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా అందాలని ఆకాంక్షించారు. మరోసారి ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్‌కు ఉండాలని కోరుకున్నామని చెప్పారు.

### కేసీఆర్ భూములపై విచారణకు

# ప్రత్యేక కమిటీ



**హైదరాబాద్:** భూ అక్రమాలు, ఆక్రమణల గుట్టు విప్పే ందుకు శాసనసభ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు ప్రభుత్వం ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. దీనికోసం ఉత్తర్వు లు జారీ చేసింది. మొత్తం 16 అంశాలపై విచారణ చేయాలని నిర్ణయించింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, కేటీఆర్, హరీశ్‌రావులతోపాటు వారి కుటుం బసభ్యులు, ఇంకొందరు బీఆర్ఎస్ నేతలకు సంబంధించి ఆయా గ్రామాల్లోని భూముల వివరాలను విచారణ అంశాల్లో చేర్చింది. వీరి ఆధీనంలోని భూముల్లో ప్రభుత్వ భూములు ఏ మేరకు ఉన్నాయి. వీటితో పాటు ఎసైన్డ్, ఇతర భూముల అక్రమణలు, కొనుగోళ్లు జరిగాయన్న ఆరోపణల నిగ్గు తేల్చాలని విచారణ కమిటీకి నిర్దేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు ఉత్తర్వులు జారీచేశారు. సంబంధిత జిల్లాల్లో క్షేత్రస్థాయి విచారణసంబంధిత జీవోను బుధవారం జారీ చేసినప్పటికీ ఇది గురువారం వెలుగులోకి వచ్చింది. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్? ఎ.శ్రీదేవసేనను కమిటీ ఛైర్?పర్సన్?గా నియమించారు. స్టాంపులు-రిజిస్ట్రేషన్లు, సర్వే అండ్? ల్యాండ్? రికార్డ్స్ శాఖల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్?గాంధీ హనుమంతు, జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో పాటు ఆయా భూములున్న జిల్లాలకు చెందిన కలెక్టర్‌లు సభ్యులుగా ఉంటారు. తుది నివేదిక ఇచ్చేలోగా అంశాల తీవ్రతను అనుసరించి మధ్యంతర నివేదికలను సమర్పించాలంటూ ప్రభుత్వం ఆదేశించింది. రంగారెడ్డి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, మహబూబ్‌నగర్, హైదారాబాద్? జిల్లాల్లో

## బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వడం లేదు



**న్యూ ఢిల్లీ :** బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వటం లేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి భారత్ ముందు పాకిస్థాన్ మోకరిల్లాల్సి వచ్చిందన్నా రు. శుక్రవారం, అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్గో ఎడిషన్‌ను కేంద్ర హోం మంత్రి గ్రేటర్ నొయిడాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో రక్షణ ఉత్పత్తుల తయారీ భారీగా పెరిగిందని అమిత్? షా చెప్పారు. 80దేశాలకు మన రక్షణ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నట్లు తెలిపారు. అమేఠీలో తయారైన ఏకే-203 అసాల్ట్ రైఫిల్స్ ఉగ్రవాదుల భరతం పడుతున్నాయని అన్నారు.' 'దేశవ్యాప్తంగా రక్షణ ఉత్పత్తుల అభివృద్ధి జరిగింది. మన రక్షణ ఉత్పత్తి రూ.1,78,000 కోట్లను దాటింది. 2013-14తో పోలిస్తే రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల్లో 56రెట్లు వృద్ధి సాధించాం. 80 దేశాలకు దేశ రక్షణ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. యూపీలో తయారైన బ్రహ్మోస్ పాకిస్థాన్ నిద్రను దూరం చేస్తోంది. ఇది మార్పుకు అతిపెద్ద సంకేతం. అమేఠీలో తయారైన ఏకే-203 అసాల్ట్ రైఫిల్ మావోయిస్టులు, ఉగ్రవాదులకు నిద్రను దూరం చేసింది." -అమిత్ షా,కేంద్ర హోంశాఖ మంత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఉన్న రాజకీయ స్థిరత్వాన్ని అమిత్? షా కొనియాడారు. వరుసగా మూడు పర్యాయాలు ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న మోదీ, విధానాలను రూపొందించడమే కాకుండా వాటిని క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా చూశారని చెప్పారు. అందువల్లే భారత్? గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, భారత్? తన వృద్ధి రేటును నిలబెట్టుకోవడమే కాకుండా దానిని మరింత వేగవంతం చేసిందని షా అన్నారు. 2047ఆగస్టు 15 నాటికి భారత్? అన్ని రంగాల్లో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలుస్తుందన్న మోదీ సంకల్పం నిజమౌతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

### 23 రోజుల్లో ఎవరూ ఎక్కని 20 శిఖరాల అధిరోహణ




**దిరాంగ్ :** దిరాంగ్ లోని 20 మంది సభ్యులు గల నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ బృందం ఒక మైలురాయిని చేరింది. ఈ బృందం లడఖ్‌లోని ఒక్కొక్కటి ఆరువేల మీటర్ల పైగా ఎత్తున్న, ఎవరూ ఎక్కని 20 పర్వత శిఖరాలను 23 రోజుల్లో అధిరోహించారు. లడఖ్ పర్వత శ్రేణిలోని చమ్సర్-లుంగ్సర్, గ్యామా నాలా, చోకులా ప్రాంతాల్లో ఉన్న వీటిని ఇంతకుముందు ఎవరూ అధిరోహించలేదు. ఈ బృందానికి కల్నల్ రణ్‌వీర్ సింగ్ జమ్వాల్ నాయకత్వం వహించారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం ఈ బృందాన్ని ప్రశంసించారు. అత్యంత ఎత్తయిన ప్రాంతాల్లో పర్వతారోహణ, సాహ క్రీడల్లో భారతదేశ సామర్థ్యాలను నిరూపించేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. భవిష్యత్ తరాలకు పర్వతారోహణపై స్ఫూర్తినిచ్చేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని అన్నారు.

### విఘ్నేశ్వరా వెళ్లి రావయ్యా - గంగమ్మ ఒడికి చేరిన

# ఖైరతాబాద్ గణనాథుడు



**హైదరాబాద్:** అశేష భక్త వాహిని జయజయ ధ్వానాల మధ్య ఖైరతాబాద్ వినాయకుడి నిమ జ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా ముగి సింది. 11 రోజుల పాటు భక్తులతో ధూపదీప నైవేద్యాలందుకున్న ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరు కున్నాడు. ఈ క్రతువును చూసేం దుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో హైదరాబాద్ నగరం జనసంద్రంగా మారింది. తొలుత బాహుబలి క్రేన్‌లో సాంకేతిక లోపంతో బడా గణేశ్ టస్కర్‌పైకి ఆలస్యంగా చేరాడు. ఉదయం 6 గంటలకు ప్రారంభం కావాల్సిన శోభాయాత్ర, క్రేన్‌లో సమస్య కారణంగా 3 గంటల ఆలస్యంగా 9 గంటలకు ప్రారంభమైంది. 'జై బోలో గణేశ్? మహరాజ్ కీ జై' అంటూ భక్తుల జయజయధ్వానాలు మార్మోగాయి. అశేష భక్తజనావళి నినాదాల మధ్య ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరాడు.ఘనంగా ఖైరతాబాద్? గణేశుని శోభాయాత్రబడా గణేశ్ శోభాయాత్ర ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. భక్తుల కోలాహలం మధ్య సంప్రదా య మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర ట్యాంక్?బండ్ క్రేన్? 4 వద్దకు చేరుకుంది. భక్తులు గణనాథుడిపైకి పుష్పాలు చల్లుతూ, డోలు వాయిస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఆ గణనాథుని కడసారి చూసేందుకు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. దారి పొడవునా జై బోలో గణేశ్ మహరాజ్ కీ అంటూ నీరాజనాలు పలికారు. సెన్సేషన్ థియేటర్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్క నుంచి సచివాలయం మీదుగా సాగర తీరానికి గణేశుడు చేరుకున్నా డు. నిమజ్జనాల సందర్భంగా హైదరాబాద్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భారీ భద్రతా వలయంలో హైదరాబాద్‌గణేశ్ నిమజ్జనాల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. నగరాన్ని భారీ భద్రతా వలయంలోకి తీసుకొచ్చారు. 20 వేల మందికి పైగా సిబ్బందితో పాటు కేంద్ర బలగాలను రంగంలోకి దించారు. ఇక మహా నిమజ్జన శోభాయాత్రను క్షణక్షణం పర్యవేక్షించేందుకు హైదరాబాద్ సిటీ పోలీస్ అత్యాధునిక సాంకేతికతను వినియోగించింది. 10 వేల సీసీ కెమెరాలు, 24 డ్రోన్లు, హైరైజ్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది.

### సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి

# ఈడీ నోటీసులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 :** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఈడీ అధికారులు (శుక్రవారం) నోటీసులు జారీ చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో ఈ సమన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన ఆయన విచారణకు రావాలని ఈ నోటీసులో తెలిపారు. రూ.2.1 కోట్ల లావాదేవీలపై ఆరా తీయను న్నారు. తెలంగాణ పోలీసులు నమో దు చేసిన ఆధారంగా ఈడీ అధికా రులు ఈ నోటీసులు ఇచ్చినట్లు తెలు స్తోంది. ప్రీ లాంచ్ పేరుతో కొనుగో లుదారుల నుంచి నగదు వసూలు చేసినట్లు అరికెపూడి గాంధీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నిధులను కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో రూ.161 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన విషయం తెలిసిందే. మరో విడతలో రూ.12.6 కోట్ల ఆస్తులను అటాచ్ చేశారు. ఇప్పటివరకు 56 బ్యాంక్ ఖాతాలను అధికారులు సీజ్ చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా ఎండీ లక్ష్మీనారాయణను 2024లో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

### మోటార్లు నడిపి జలాశయాలను నింపాలని

# మంత్రి ఉత్తమ్‌కు హరీష్‌రావు లేఖ




**హైదరాబాద్ :** ప్రస్తుతం గోదావరి నదిలో ఎల్లంపల్లి వద్ద వరద ప్రవాహం భారీగా కొన సాగుతున్నందున మోటార్లు నడిపి రిజర్వాయర్లను నింపాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం లేఖను రాశారు.ఇప్పటికైనా కళ్లు తెరచి , చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం లేదని పేర్కొన్నారు. ఎల్‌నినోను సాకుగా చూపకుండా, అందివచ్చిన గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా ఆన్-ఆఫ్ పద్ధతిలో కాకుండా 24 గంటల పాటు అన్ని మోటార్లు నడిపి జలాశయాలను నింపాలని డిమాండ్ చేశారు. ?గోదావరి జలాల ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవస్థను నిర్మించి, 141 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను ఏర్పాటు చేశారని వెల్లడించారు.

### సామాజిక సంస్కరణలపై

# దృష్టి పెట్టండి



**న్యూ ఢిల్లీ :** ఓటు బ్యాంకు రాజకీయాలకు బదులుగా సా మాజిక సంస్కరణలు, సానుకూల మార్పులపై దృష్టి సారించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీ కార్యకర్తలకు శుక్రవారం పిలుపు నిచ్చారు. వారణాసి నుంచి వాద్‌నగర్ వరకు సాగుతున్న సేవా యాత్ర (మోటార్ సైకిల్ ర్యాలీ)లో పాల్గొంటున్నవారితో వర్చువల్?గా మాట్లాడారు. గత 12 ఏళ్లలో దేశంలోని నగరా లు, గ్రామాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయని మోదీ పేర్కొన్నారు. దేశంలో మహిళల్లో స్వయం సమృద్ధి కూడా పెరిగిందని ఆయన అన్నారు." మహాత్మా గాంధీ జీవితాన్ని పరిశీలిస్తే, బ్రిటిష్ వారికి వ్యతిరే కంగా పోరాడటం, స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించడంతో పాటు, ఆయన ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా కూడా నిలిచా రని మనకు అర్థమవుతుంది. సమాజంలో ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఎల్లప్పుడూ కృషి చేశారు. కాబట్టి రాజకీయ కార్యకర్తలుగా మనం కూడా ఓటు బ్యాంకుల గురించి ఆలోచించకుండా, సామాజిక సంస్కరణ, సానుకూల మార్పు దిశగా కృషిని కొనసాగించాలి.

# విఘ్నేశ్వరా వెళ్లి రావయ్యా – గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ గణనాథుడు



**హైదరాబాద్ :** అశేష భక్త వాహిని జయజ యధ్వానాల మధ్య ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది. 11 రోజుల పాటు భక్తులతో ధూపదీప నైవేద్యాలందుకున్న ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరుకున్నాడు. ఈ క్రతువును చూసేందుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో హైదరాబాద్ నగరం జనసంద్రంగా మారింది. తొలుత బాహుబలి క్రేన్‌లో సాంకేతిక లోపంతో బడా గణేశ్ టస్కర్‌పైకి ఆలస్యంగా చేరాడు. ఉదయం 6 గంటలకు ప్రారంభం కావాల్సిన శోభాయాత్ర, క్రేన్‌లో సమస్య కారణంగా 3 గంటల ఆలస్యంగా 9 గంటలకు ప్రారంభమైంది. 'జై బోలో గణేశ్? మహరాజ్ ?కీ జై' అంటూ భక్తుల జయజయధ్వానాలు మార్మోగాయి. అశేష భక్తజనావళి నినాదాల మధ్య ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరాడు. ఘనంగా ఖైరతాబాద్? గణేశుని శోభాయాత్రబడా గణేశ్ శోభాయాత్ర ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. భక్తుల కోలాహలం మధ్య సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర ట్యాంక్?బండ్ క్రేన్? 4 వద్దకు చేరుకుంది. భక్తులు గణనాథుడిపైకి పుష్పాలు చల్లుతూ, డోలు వాయిస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఆ గణనాథుని కడసారి చూసేందుకు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. దారి పొడవునా జై బోలో గణేశ్ మహరాజ్ కీ అంటూ నీరాజనాలు పలికారు. సెన్సేషన్ థియేటర్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్క నుంచి సచివాలయం మీదుగా సాగర తీరానికి గణేశుడు చేరుకున్నాడు. నిమజ్జనాల సందర్భంగా హైదరాబాద్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భారీ భద్రతా వలయంలో హైదరాబాద్‌గణేశ్ నిమజ్జనాల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు వలయంలోకి తీసుకొచ్చారు. 20 వేల మందికి పైగా సిబ్బందితో పాటు కేంద్ర బలగాలను రంగంలోకి దించారు. ఇక మహా నిమజ్జన శోభాయాత్రను క్షణక్షణం పర్యవేక్షించేందుకు హైదరాబాద్ సిటీ పోలీస్ అత్యాధునిక సాంకేతికతను వినియోగించింది. 10 వేల సీసీ కెమెరాలు, 24 డ్రోన్లు, హైరైజ్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది.

## ఐబొమ్మ పైరసీ కేసులో బిగ్ అప్‌డేట్.. ఇమంది రవికి భారీ ఊరట!




**హైదరాబాద్ :** ఐబొమ్మ పైరసీ కేసులో అరెస్టయిన ఇమంది రవి ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు ఆయనకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. ఖాతాల్లో ఉన్న సుమారు రూ.3 కోట్లను కూడా నిలిపివేశారు. దీంతో కుటుంబాన్ని పోషించుకోవడంతో పాటు రోజువారీ అవసరాలను తీర్చుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రవి కోర్టును ఆశ్రయించారు. తన బ్యాంకు ఖాతాలను వినియోగించుకునేందు కు అనుమ తి ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. ఖాతాల్లో నిలిచిపోయిన మొత్తాన్ని కూడా విడుదల చేయాలని అభ్యర్థించారు. ఇమంది రవి దాఖలు చేసిన పిటిషన్‌ను నాంపల్లిలోని 9వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు పరిశీలించింది. రోజువారీ అవసరాలు, సాధారణ లావాదేవీల కోసం బ్యాంకు ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేసుకునేందుకు అనుమతించింది. అయితే, ఇప్పటికే ఫ్రీజ్ చేసిన సుమారు రూ.3 కోట్లను మాత్రం విడుదల చేసేందుకు నిరాకరించింది. దీంతో ఆ మొత్తంపై తదుపరి దర్యాప్తు, న్యాయపరమైన ప్రక్రియ కొనసాగనుంది. ఖాతాలను ఉపయోగించుకునే అవకాశం లభించినప్పటికీ, భారీ మొత్తాన్ని వినియోగించుకునేందుకు అనుమతి లభించకపోవడంతో రవికి పాక్షిక ఊరట మాత్రమే దక్కినట్లయింది.

## 'జీవో 134ను వెంటనే రద్దు చేయాలి'



**తుంగతుర్తి, సెప్టెంబర్ 25 :** రాష్ట్ర ప్రభుత్వం 22ఏ నిషేదిత జాబితాలో చేర్చిన భూమి సమస్యల పరిష్కారం కోసం విడుదల చేసిన జీవో 134 ప్రత్యేకించి కేసీఆర్ కుటుంబ సభ్యులను, బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి తెచ్చిన జీవోలాగ ఉందని, దాన్ని వెంటనే రద్దు చేయాలని ఆ పార్టీ తుంగతుర్తి మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పట్ల, ప్రభుత్వం మీద పోరాడుతున్నారనే కక్ష సాధింపుతో ఈ జీవోను తెచ్చారని విమర్శించారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలాన్నింటిని గమనిస్తున్నప్రజలు సరైన సమయంలో తగిన గుణపాఠశీ చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

# యూరియా యాప్‌తో ఇక్కట్లు



**లక్షెట్టిపేట(మంచిర్యాల):** ఆన్‌లైన్‌లో యూరియా బుకింగ్‌తో రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు. వ్యవసాయానికి సంబంధించి ప్రస్తుతం అన్ని ఆన్‌లైన్ యాప్‌లతో కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ప్రస్తుతం యూరియాతో పాటు డీఏపీ, పొ టాస్, 20.20అన్ని కూడా ఆన్‌లైన్ చేసుకోవాలని ఎక్కడ స్టాక్ ఉంటే అక్కడ నుంచి తెచ్చుకోవాలన్న నిబంధనలు పెట్టడంతో రైతులు నానా తంటాలు పడుతున్నారు. కొంత మంది రైతులకు యాప్‌లపై అవగాహన కూడా లేకపోవడం ఒకెత్తయితే మరికొంత మందికి అసలు స్మార్ట్ ఫోన్లుకూడా లేకపోవడం మరో సమస్య. చేసేది లేక చాలా మంది తమ బంధువులు, తెలిసిన వాళ్లతో బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి. ప్రభుత్వం రైతులకు అందించే యూరియా, డీఏపీ, పొటాస్, 20.20 సాగుకోసం రైతులు పొందాలంటే యా ప్‌లో బుక్ చేసుకోవాలి. అది బుక్ చేసుకోవాలంటే ముందుగా స్మార్ట్ ఫోన్ కలిగి ఉండాలి. అంతే కాకుండా ఆధా ర్ కార్డుతో అనుసంధానం అయిన ఫోన్‌నంబర్ కలిగి ఉండాలి. దీంతో పాటు రైతుకు సంభందించిన పట్టాదారు పాసు పుస్తకం సైతం ఫోన్ నంబర్‌కు లింక్ ఉండి పూర్తి వివరాలను యాప్‌లో పొందుపర్చాలి. ఆతర్వాత సంబంధిత యాప్‌లో అడిగిన విధంగా బుక్ చేసు కో వాలి. ఇలా రైతులు బుక్ చేసుకోవాలంటే సుమారు 20 నుంచి30నిమిషాలు మొబైల్‌లో బుక్ చేసుకుంటేనే రైతులకు కావాల్సిన సరుకులు పొందగలుగుతారు. ఎకరాకు ఒక బస్తా చొప్పున రైతులు అష్టకష్టాలు పడి ఇతరుల సాయం కోరి బుక్ చేసుకున్న సరుకు ఇదే మండలంలో ఉండా లేక పక్క మండలంలో ఉన్న ఫర్టి లైజర్ దుకాణాల్లో ఉందా రైతులకు మెజెజ్ రావడంతో రైతులు ఆటోలోనే ఇతర వాహనాల్లోనో అక్కడికి వెళ్లి సరుకులు కొనుక్కోవాల్సి వస్తుంది. రైతులు అలా దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవడం వల్ల రైతులపై రవాణా భారం కూడా పడటంతో పాటు రైతుల సమయం చాలా వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాకు చదువు రాదు. సెల్ ఫోన్ వాడుడు రాదు. నాకున్న పొలంలో నేను సాగు చేసుకుంటున్న. నాకు ఇప్పుడు యూరియా కావాలంటే బుక్ చేసుకోవాలని అంటున్నారు. యూరియా దొరకకుంటే వ్యవసాయం ముందుకు పోదు. మాలాంటి వారి పరిస్థితి ఏంటి. మునిపటి లెక్కు వెళ్లి యూరియ ఎరువులు దొరికేట్లు చేసి నాలాంటి రైతులను ఆదుకొండి సారు.

# ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాలపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు

**హైదరాబాద్:** జేఎన్‌టీయూ, ఓయూ పరిధుల్లోని అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యా ప్రమాణాల తీరు ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాలపై విజిలెన్స్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతి కళాశాల విస్తీర్ణం, తరగతి గదుల పొడవు, వెడల్పులను లెక్కపెడుతున్నారు. బోధనా ప్రమాణాల తీరును బేరీజు వేసేందుకు జేఎన్‌టీయూలోని ఆచార్యుల సహకారం తీసుకుంటున్నారు. వారిని వెంటబెట్టుకుని తీసుకెళ్తున్నారు. ఆ రెండూ విశ్వవిద్యాలయాలే కాకుండా హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలకు అధికారులు వెళ్లి ఎంపిక చేసుకున్న అంశాలపై యాజమాన్య ప్రతినిధులను లిఖితపూర్వక వివరాలను కోరుతున్నారు. విద్యార్థులు, ప్రొఫెసర్ల నిష్పత్తికి అనుగుణంగా అసిస్టెంట్ ప్రొపెసర్లు ఉన్నారా లేదా అన్న అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు. జేఎన్‌టీయూ, ఉస్మానియా వర్సిటీల అనుబంధ గుర్తింపు అఖిల భారత సాంకేతిక విద్యామండలి అనుమతులతో ప్రవేశపెట్టిన కోర్సుల వివరాలను తీసుకుంటున్నారు. వీరి తనిఖీల్లో రంగారెడ్డి జిల్లాలో 12, మేడ్చల్ జిల్లాలో 9 ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో లోపాలున్నాయని అధికారులు ప్రాథమిక సమాచారాన్ని సేకరించారు. ఫీజు ఖాతాల్లో జమ చేస్తున్నారా లేదాఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులైన విద్యార్థుల వివరాలను విజిలెన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఇంజినీరింగ్ కళాశాలలకు హాజరవుతున్న వివరాల రికార్డులను వారు తీసుకున్నారు. 3 ఏళ్ల క్రితం నుంచి ఇప్పటి వరకూ బీటెక్? పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బు వారి అకౌంట్లో జమచేస్తున్నారా? లేదా? అన్న అంశాలను పరిశీలిస్తున్నారు. ఎందుకంటే ఇంజినీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్? బకాయిలను వారి నుంచి వసూలు చేసుకుని సర్టిఫికెట్లు ఇచ్చారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు విడుదల చేశాక వాటిని విద్యార్థుల అకౌంట్లో జమచేయాలి. క విస్తీర్ణం సక్రమంగా ఉందా? లేదా? అని తెలుసుకునేందుకు టేప్‌లతో లెక్కలు తీసుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లాల్లోని 2 ఇంజినీరింగ్ కళాశాల్లో సివిల్ ఇంజినీరింగ్ తరగతి గదులు ఇరుకుగా ఉన్నాయని అధికారులు గుర్తించారు. యూనివర్సిటీలో సెప్టెంబర్? 19న అధికారులు తనిఖీలు జరిపారు. ఈ తనిఖీల్లో విద్యార్థుల వాస్తవ సంఖ్య, కళాశాల రికార్డులు, ప్రవేశాల వివరాలు, స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన డేటా అధికారులు పరిశీలించినట్లు సమాచారం.

## చర్లపల్లి జైలులో ప్రణయ్ కేసు దోషికి గుండెపోటు.. గాంధీ ఆస్పత్రిలో కన్నుమూత



**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన ప్రణయ్ పరువు హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న దోషి అబ్దుల్ బారి (50) గురువారం మృతి చెందాడు. హైదరాబాద్ లోని చర్లపల్లి కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న అతడికి మధ్యాహ్నం 3 గంటల సమయంలో గుండెపోటు రావడంతో జైలు సిబ్బంది వెంటనే సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బారి మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. 2018 సెప్టెంబర్ 14న నల్గొండ జిల్లా మిర్యాలగూడలో పెరుమాళ్ల ప్రణయ్ కుమార్‌ని అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. తన కుమార్తె అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో ఆమె తండ్రి, వ్యాపారవేత్త మారుతీరావు సుమారు రూ. కోటి సుపారీ ఇచ్చి ఈ హత్య చేయించినట్లు అభియోగాలు నమోదయ్యాయి. గర్భిణిగా ఉన్న భార్య అమృత కళ్లెదుటే జరిగిన ఈ దారుణ దాడికి సంబంధి,ంచిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడైన మారుతీరావు 2020 మార్చిలో బెయిల్‌పై ఉన్న సమయంలో ఆత్మహత్య చేసుకున్నారు. సుదీర్ఘ విచారణ అనంతరం నల్గొండ ఎస్సీ/ఎస్టీ ప్రత్యేక కోర్టు.. హత్యకు పాల్పడిన సుభాష్ కుమార్ శర్మకు మరణశిక్ష విధించగా, కుట్రలో భాగస్వాములైన అస్గర్ అలీ, అబ్దుల్ బారి, మారుతీరావు సోదరుడు శ్రవణ్ కుమార్ సహా పలువురికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ కేసులో నాలుగో నిందితుడైన బారి పేరు గతంలో గుజరాత్ మాజీ హోంమంత్రి హరేన్ పాంద్య హత్య కేసులోనూ వినిపించడం గమనార్హం.

## బడా గణేశ్ శోభాయాత్ర: పోలీసులతో కలిసి స్టెప్పులేసిన దానం నాగేందర్



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ప్రఖ్యాత ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన శోభాయాత్ర వైభవంగా సాగుతోంది. ఈ వేడుకల్లో భాగంగా దానం నాగేందర్ ఉత్సాహంగా నృత్యం చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శుక్రవారం వైభవంగా సాగుతున్న శోభాయాత్రలో ఈ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. బందోబస్తు విధుల్లో ఉన్న కొందరు మహిళా కానిస్టేబుళ్లతో కలిసి దానం నాగేందర్ నృత్యం చేశారు. ఇటీవల విడుదలైన 'ప్యారడైజ్' చిత్రంలోని ఒక పాటకు ఆయన ఉత్సాహంగా స్టెప్పులు వేసి వేడుకల్లో జోష్ నింపారు. పండుగ వాతావరణంలో ఆయన చేసిన ఈ నృత్యం అక్కడ ఉన్న భక్తులను, చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దానం నాగేందర్ నృత్యంపై నెటిజన్లు విభిన్న రీతుల్లో స్పందిస్తున్నారు. కొందరు ఆయనలోని ఉత్సాహాన్ని ప్రశంసిస్తుండగా, మరికొందరు ఈ అంశంపై రాజకీయ కోణంలో వ్యాఖ్యలు చేస్తున్నారు.

# రికార్డ్ బ్రేక్ : రూ.39 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డూ



**హైదరాబాద్:** బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట ముగిసింది. ఏటేటా భక్తుల్లో అంచనాలను పెంచుతూ దేశ విదేశాల్లోని తెలుగు వారిని ఆకర్షించే ఈ లడ్డూ వేలం పాట, ఈ ఏడాది మరింత రసవత్తరంగా సాగింది. ఈసారి నిర్వహించిన వేలంలో రికార్డు స్థాయిలో రూ.39 లక్షలు పలికింది. ఈసారి వనస్థలిపురం సాహెబ్‌నగర్‌కు చెందిన సామ ప్రణీత్ రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. వేలంలో పాల్గొనేందుకు 8 మంది తమ పేర్లను నమోదు చేసుకోగా, చివరికి ప్రణీత్ ?రెడ్డిని అదృష్టం వరించింది. గతేడాది బాలాపూర్ లడ్డూ రూ.35 లక్షలు పలికిన సంగతి తెలిసిందే. 32 ఏళ్లుగా లడ్డూ వేలం పాఖైరతాబాద్ వినాయకుడి తర్వాత భాగ్యనగరంలో అందరి దృష్టిని ఆకర్షించేది బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట. ఇక్కడి గణపయ్య చేతిలో ఉండే లడ్డూ వేలం పాటతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుంది. లడ్డూను ఎవరు దక్కించుకుంటే వారింట సిరి సంపదలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే గణేశుడి లడ్డూ వేలం పాట కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. 32 ఏళ్లుగా ఇక్కడ లడ్డూ వేలం పాట కొనసాగుతుంది. చాలా ప్రాంతాల్లో లడ్డూ వేలం పాటలు నిర్వహిస్తున్నప్పటికీ, ఇక్కడి వేలం పాటపై తరతరాలుగా సర్వత్రా ఆసక్తి కొనసాగుతోంది. రూ.450తో మొదలైన వేలంప్రతి ఏటా నిర్వహిస్తున్న వేలం పాటలో లడ్డూ రికార్డు స్థాయి ధర పలుకుతుంది. అందుకే భక్తులంతా బాలాపూర్ లడ్డూ వేలం పాట కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తుంటారు. 1994 సంవత్సరంలో రూ.450తో మొదలైన లడ్డూ వేలం, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రూ.వందలు, రూ.వేలు దాటి అత్యధికంగా రూ.లక్షలు పలుకుతోంది. స్థానికులు, స్థానికేతరుల మధ్య జరిగే ఈ వేలం పాటలో నువ్వా-నేనా అన్నట్లు వేలం జరుగుతుంది. ఏటా లెక్క మారుతుంది2001 వరకు బాలాపూర లడ్డూ రూ.వేలల్లోనే పలికింది. 2002లో తొలిసారిగా కందాడ మాధవరెడ్డి రూ.1.5 లక్షలకు లడ్డూ దక్కించుకున్నారు. ఆ చారి రూ.4.15 లక్షలకు పాట పాడి లడ్డూను దకగుతూ వచ్చిన లడ్డూ ధర, ఆ సంవత్సరం ఏ లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. 2016లో రూ.4 లక్షలు పెరిగింది. ఆ సంవత్సరం మేడ్చల్?కు చెందిన స్కైలాబ్ రెడ్డి రూ.14.65 లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. 2017లో నాగం తిరుపతి రెడ్డి రూ.15.60 లక్షలకు లడ్డూ పొందగా, 2018లో స్థానికేతరుడు తేరేటి శ్రీనివాస్ గుప్తా రూ.16.60 లక్షలకు బాలాపూర్ లడ్డూను దక్కించుకున్నారు. 2020లో కరోనా కారణంగా వేలం వేయకుండా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్?కు లడ్డూ అందజేశారు. గతేడాది రూ.35 లక్షలు పలికిన ఈ లడ్డూ, ఈసారి ఆ ధరను దాటి రికార్డు స్థాయిలో రూ.39 లక్షలు పలికింది.

# ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి: మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ, సెప్టెంబర్ 25 :** ధాన్యం సేకరణ కేవలం వ్యాపార లావాదేవీ కాదని.. రైతులకు న్యాయం చేసే పవిత్ర బాధ్యత అని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. కల్లాల వద్ద నుంచే ధాన్యం రవాణాను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ సిబ్బందిదే అని ఆదేశించారు. విజయవాడలో ఈరోజు (శుక్రవారం) ఖరీఫ్ ధాన్యం సేకరణ సన్నాహక వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాపులో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొని మాట్లాడారు. గన్నీ బ్యాగుల లభ్యతపై కచ్చితమైన తనిఖీలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే హెచ్‌డీపీఈ బ్యాగులను వినియోగించాలని దిశానిర్దేశం చేశారు. ఏపీలో ధాన్యం రవాణాకు 31వేల వాహనాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు.అత్యాధునిక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తాం..గుజరాత్ తరహాలో అత్యాధునిక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ప్రతికూల వాతావరణం, సమస్యలను మూడు రోజుల ముందే అంచనా వేసి నివేదించాలని ఆదేశించారు. గత ఖరీఫ్‌లో 92శాతానికిపైగా రైతు ఖాతాల్లో నగదు వేశామని తెలిపారు. 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని ఈసారి అంచనా వేశామని చెప్పుకొచ్చారు. ఇందుకోసం 2619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 6.1 కోట్ల ధాన్యం గన్నీ బ్యాగ్‌లను సిద్ధం చేశామని చెప్పారు. ఈ సంవత్సరం రవాణా ఖర్చులను కూడా రైతుల ఖాతాలో వేస్తామని తెలిపారు. 1.1 కోట్లకు అంచనాలు ఈసారి ఉన్నాయని.. ఇంకా మారితే మారవచ్చని చెప్పారు. రైతును రాజుగా భావించి తాము పని చేస్తామని వెల్లడించారు.రైతన్నల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి..కళ్లాల దగ్గర నుంచే ధాన్యాన్ని సేకరించి, నచ్చిన మిల్లులకే అన్నదాతలు తీసుకెళ్లవచ్చని మంత్రి అన్నారు. 1967 టోల్‌ఫ్రీ నంబర్‌తో పాటు, జిల్లా కలెక్టరేట్లలో ప్రత్యేక అధికారులతో కాల్ సెంటర్లను నిర్వహించాలని సూచించారు. రైతన్నల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. గత సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించి దాదాపు 7 లక్షల మంది రైతులకు నేరుగా మేలు చేశామని వెల్లడించారు. ప్రస్తుత ఖరీఫ్‌లో కూడా ఏ ఒక్క రైతు నిరాశ చెందకుండా చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు. కళ్లాల్లో ధాన్యం పెట్టుకుని అన్నదాతలు ఎదురుచూసే పరిస్థితి రాకుండా చూడాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు.

# వివేకా హత్య కేసు.. ఈడీ విచారణకు హాజరైన సునీల్ యాదవ్



**అమరావతి** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏపీ మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్య కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన దర్యాప్తును మరింత తీవ్రతరం చేసింది. ఈ హత్య వెనుక భారీ ఎత్తు న మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు జరిగాయన్న బలమైన ఆధారాలతో రంగంలోకి దిగిన ఈడీ అధికారులు, కేసులో కీలక నింది తుడిగా ఉన్న సునీల్ యాదవ్‌ను హైదరా బాద్‌లోని తమ ప్రాంతీయ కార్యాలయంలో వరుసగా రెండో రోజు కూడా సుదీర్ఘంగా విచా రిస్తున్నారు.నిన్న ఒక్కరోజే సునీల్ యాదవ్‌ను అధికారులు దాదాపు తొమ్మిది గంటల పాటు ప్రశ్నించారు. ఈ సమయంలో, హత్య జరిగిన కాలంలో చోటుచేసుకున్న అనేక అనుమా నాస్పద ఆర్థిక లావాదేవీలు, బ్యాంక్ అకౌంట్ల వివరాలు, నిధుల మళ్లింపు ఆధారాలను అతడి ముందు ఉంచి నిలదీసినట్లు తెలుస్తోంది. హత్యకు దారితీసిన పరిస్థితులతో పాటు, దీని వెనుక సమకూరిన ఆర్థిక ప్రోత్సాహంపై లో తుగా కూపీ లాగుతున్నారు. ఈ విచారణలో సంబంధం ఉన్న మరికొందరు కీలక వ్యక్తులకు కూడా ఈడీ జారీ చేసే అవకాశం కనిపిస్తోంది.

# బ్యాంకుల సమ్మె ఎఫెక్ట్.. ఏపీలో మారిన పింఛన్ల పంపిణీ షెడ్యూల్




**అమరావతి:** ఏపీలో అక్టోబర్ నెలకు సంబంధించిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ సమయంలో స్వల్ప మార్పు చోటుచేసుకుంది. ప్రతి నెలా 1వ తేదీ ఉదయం ప్రారంభమయ్యే పింఛన్ల పంపిణీ, ఈసారి మాత్రం మధ్యాహ్నం నుంచి మొదలుకానుంది. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.ఈ నెల చివరి వారంలో బ్యాంకులకు వరుస సెలవులు, సమ్మె ఉండటమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. సెప్టెంబర్ 26న బ్యాంకులకు సెలవు కాగా, 28, 29, 30 తేదీల్లో బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 1వ తేదీ ఉదయం స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు బ్యాంకులకు వెళ్లి పింఛన్లకు అవసరమైన నగదును విత్‌డ్రా చేస్తారు. అనంతరం మధ్యాహ్నం నుంచి లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ డబ్బులను పంపిణీ చేయనున్నారు.అక్టోబర్ నెలకు గాను రాష్ట్రవ్యాప్తంగా 61.80 లక్షల మంది పింఛన్ లబ్ధిదారుల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.2,692 కోట్లను విడుదల చేసింది. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు.ఇదిలా ఉంటే.. జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (ఎన్ఎస్ఏపీ) కింద కేంద్రం ఇచ్చే నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పైలట్ ప్రాజెక్టును తొలుత జిల్లా గజపతినగరం మండలంలో ప్రారంభించనున్నా రు. రాష్ట్రంలో మొత్తం 9.34 లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకంతో అనుసంధానమై ఉన్నారు

# ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డులో విరిగిపడ్డ కొండచరియలు - తప్పిన పెను ప్రమాదం

**విజయవాడ :** ఇంద్రకీలాద్రిపై ఘాట్ రోడ్డులో గురువారం రాత్రి భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. రానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చేపట్టిన మరమ్మతుల నిమిత్తం ముందుస్తు జాగ్రత్తగా అధికారులు ఘాట్ రోడ్డును మూసివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గత రెండు రోజులుగా ఎడతెరిపిలేని భారీ వర్షాల కారణంగా ఈ ఘటన చోటు చేసుకుంది.ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. కొండపై నుంచి జారిపడిన భారీ బండరాళ్లు, రాతిపెళ్లలు, మట్టిని వెంటనే పొక్లెయిన్లు, క్రేన్ల సహాయంతో తొలగించి మార్గాన్ని శుభ్రం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షపు నీటి ఊటతో మట్టి నానిపోయి ఉన్నందున ఇంకా ఎక్కడైనా కొండచరియలు జారే అవకాశాలున్నాయా? పరిశీలించాలని సాంకేతిక నిపుణులను కోరారు.భక్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు : ప్రమాదకరంగా ఉన్న వదులైన రాళ్లను ముందుగానే గుర్తించి నియంత్రిత పద్ధతిలో తొలగించాలని సూచించారు. దెబ్బతిన్న ప్రాంతంలో రిటైనింగ్ వాల్ (రక్షణ గోడ), ఐరన్ ఫెన్సింగ్ రాక్-ఫాల్ నెట్లను మరింత పటిష్ఠంగా పునరుద్ధరించాలని కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో భద్రతా తనిఖీలు పూర్తిగా పూర్తయ్యే వరకు ఘాట్ రోడ్డు వైపునకు ఎవరినీ అనుమతించవద్దని, భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆదేశించారు.రంగంలోకి ఇంజినీరింగ్ బృందాలు : ఈ సందర్భంగా దేవస్థాన ఈవో వి.కె. శీనా నాయక్ మాట్లాడుతూ, అకాల వర్షాల నేపథ్యంలో తాము నిరంతరం అప్రమత్తంగా ఉన్నామని తెలిపారు. రాత్రి స్వయంగా ఘాట్ రోడ్డును పరిశీలించి ఇంజినీరింగ్ సిబ్బందిని అప్రమత్తం చేయడం, ముందస్తుగా రోడ్డు మూసివేయడం వల్లే పెద్ద ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ కార్యదర్శి కె. కన్నబాబు, కమిషనర్ కె. రామచంద్ర మోహన్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారని ఆయన వెల్లడించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంజినీరింగ్ బృందాలు రంగంలోకి దిగి పనులను వేగవంతం చేశాయని తెలిపారు.స్పందించిన మంత్రి ఆనం : విజయవాడ దుర్గగుడి ఘాట్ రోడ్‌పై కొండచరియలు విరిగిపడిన ఘటనపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించారు. అధికారులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



# ప్రశ్న రావణ్ పశ్చాత్తాపం - విచారణలో కీలక సమాచారం రాబట్టిన పోలీసులు

వ్యూవర్స్ సంఖ్య పెరిగితే యూట్యూబ్ ఛానల్ ద్వారా నాలుగు రూపాయలు ఎక్కువగా వస్తాయని ఆవేశంలో మాట్లాడిన మాటలే తప్ప వాటి వెనుక దురుద్దేశాలు లేవని యూట్యూబర్ బచ్చలకూరి జోసెఫ్ ఎలియాస్ ప్రశ్న రావణ్ పోలీసుల ఎదుట పశ్చాత్తాపం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ నెల 18 నుంచి 24 వరకు కొనసాగిన ప్రశ్న రావణ్ పోలీసుల కస్టడీ గురువారంతో ముగిసింది. నిషేధిత మావోయిస్టు పార్టీకి మద్దతుగా వీడియోలు చేసి, దేశద్రోహం సెక్షన్ల కింద అరెస్టైన రావణ్ నుంచి వారం పాటు సాగిన కస్టడీ విచారణలో పోలీసులు కీలక సమాచారాన్ని రాబట్టినట్లు విశ్వసనీయ సమాచారం. వివాదాస్పద వీడియోల వెనుక ఉన్నది ఎవరు? ఆర్థిక మూలాలపై అడిగిన ప్రశ్నలకు రావణ్ నోరు మెదపలేదని సమాచారం.హిందూ దేవను కించపరుస్తూ వీడియోలు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? ఇది మతసామరస్యాన్ని దెబ్బతీయడం కాదా అంటూ ప్రశ్నఛానల్‌లోని వివాదాస్పద వీడియోలను చూపించి ప్రశ్నించారు. వీటి జోలికి వెళ్లకుండా ఉండాల్సింది అని రావణ్ జవాబిచ్చినట్లు తెలిసింది. వీడియోలు రూపొందించేందుకు ఎవరి సూచనల మేరకు స్క్రిప్ట్‌ను సిద్ధం చేస్తారని అడగ్గా తానే సొంతంగా చేస్తానని, కొన్ని సందర్భాలలో ఇతరుల సూచనలుతీసుకుంటానని వివరించినట్లు సమాచారం. ఆర్థిక అంశాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా మౌనం దాల్చినట్లు తెలిసిందిరిమాండ్‌ను పొడిగింపు: రావణ్‌కు సహకరిస్తున్న వారు, యూట్యూబ్ ఛానల్ నిర్వహణలో కీలకం ఎవరు కంటెంట్ ఎవరు ఇస్తారనే వివరాలను సేకరించినట్లు తెలిసింది. కథనాల ఎంపికలో వైఎస్సార్సీపీ నేతల ప్రమేయం, గమన, ఇంద్రసేనా చౌదరిల పాత్ర సెల్‌ఫోన్లు, ఇతర పరికరాల్లో నిక్షిప్తమైన పలువురి మహిళల ఫొటోలపై ఆరా తీశారు. హిడ్మాను కీర్తిస్తూ, హిందువులను కించపరుస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలను ఏదో ఆవేశంలో చేసినట్లు పోలీసుల విచారణలో రావణ్ బదులిచ్చినట్లు తెలిసింది. సాయంత్రం కస్టడీ ముగిసిన తర్వాత రావణ్‌ను విజయవాడలోని రెండో ఏజేఎంఎఫ్‌సీ కోర్టులో హాజరుపరచగాఅక్టోబరు 8 వరకు రిమాండ్‌ను పొడిగించింది.



# మంగళగిరిలో నకిలీ మద్యం అంటూ ప్రచారం.. ఎక్సైజ్ శాఖ క్లారిటీ




**అమరావతి, సెప్టెంబర్ 25:** మంగళగిరిలో నకిలీ మద్యం విక్రయిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఏపీ ఎక్సైజ్ శాఖ ఖండించింది. వైరల్ అవుతున్న వీడియోలో మద్యం బాటిల్‌ను తప్పుడు పద్ధతిలో స్కాన్ చేయడం వల్లే ఎర్రర్ వచ్చిందని వెల్లడించింది. యాప్ ఇన్‌స్టాల్ చేసుకునే ౠ= కోడ్‌ను స్కాన్ చేసి, బాటిల్ నకిలీదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఎక్సైజ్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం బాటిల్ ప్రామాణికతను తెలుసుకోవాలంటే బాటిల్ క్యాప్‌పై ఉండే 'వెరిఫికేషన్ ౠ= కోడ్'ను మాత్రమే స్కాన్ చేయాలని సూచించారు.ఇప్పటికే మొబైల్‌లో ఉన్న " యాప్ ద్వారా క్యాప్ లేబుల్‌ను స్కాన్ చేస్తేనే అసలు వివరాలు బయటకు వస్తాయని ఎక్సైజ్ శాఖ అధికారులు స్పష్టీకరించారు. సరైన ప్రక్రియ పాటించకుండా 'ౠ= జశీఎవ చీశ్ ఖీశీబఅ' అని రాగానే నకిలీ మద్యం అనడం నిరాధారమన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఇటువంటి వదంతులు నమ్మి ప్రజలు అపోహలకు గురికావద్దని ఎక్సైజ్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# విజయవాడలో పేలుడు పదార్థాల కలకలం.. ఆర్‌టీసీ బస్సులో వెలుగు చూసిన వైనం




**విజయవాడ:** విజయవాడ ( కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో ఓ బస్సులో పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. నరసారావుపేట నుంచి వచ్చిన ఆర్‌టీసీ బస్సులో ఓ ప్రయాణికుడి అప్రమత్తతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ విషయం నగరంలో కలకలం రేపడంతో ప్రయాణికులు, స్థానికులు ఆందోళనకు గురయ్యాయి.ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆసిఫ్ అలీ అనే వ్యక్తి నరసారావుపేట నుంచి విజయవాడకు బస్సులో వచ్చాడు. బస్సు దిగిన తరువాత తన బ్యాగుకు బదులు వేరే బ్యాగును తీసుకున్నాడు. తర్వాత ఆ బ్యాగును తెరిచిచూడగా అందులో పేలుడు పదార్థాలు కనిపించాయి. షాక్‌కు గురైన అతడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు.రంగంలోకి దిగిన కృష్ణలంక పోలీసులు బ్యాగును స్వాధీనం చేసుకుని పరిశీలించారు. బ్యాగులో 50 డిటోనేటర్లు, 46 జిలెటిన్ స్టిక్స్‌లు ఉన్నట్లు గుర్తించారు. బాంబ్, డాగ్ స్క్వాడ్లను రప్పించి బస్సుతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను తనఖీ చేశారు. కృష్ణలంక ఎస్సై గిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ పేలుడు పదార్థాలను ఎవరు తీసుకొచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నారు. సీసీ ఫుటేజీలు, ప్రయాణికుల వివరాలను పరిశీలిస్తున్నారు. నగరంలో భద్రతను పెంచారు.

# ప్రభుత్వం కీలక నిర్ణయం ఏపీలో స్పోర్ట్స్ కోటాలో నకిలీలకు చెక్

**విజయవాడ:** ఏపీ ప్రభుత్వం స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాల భర్తీ, విద్యా సంస్థల్లో ప్రవేశాలకు సంబంధించి ఒక కీలకమైన, సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై కేవలం క్రీడా సర్టిఫికెట్లు ఉంటే సరిపోదని, వాటితో పాటు అభ్యర్థులు తప్పనిసరిగా నైపుణ్య పరీక్ష (స్కిల్ టెస్ట్)లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. నిజమైన ప్రతిభ ఉన్న క్రీడాకారులకు న్యాయం చేసేందుకు, నకిలీ సర్టిఫికెట్ల ద్వారా అనర్హులు లబ్ధి పొందకుండా అడ్డుకట్ట వేసేందుకే ఈ కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.నూతన నిబంధనల ప్రకారం.. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం లేదా అడ్మిషన్ ఆశించే అభ్యర్థులు రాత పరీక్షలో అర్హత సాధించడంతో పాటు, ఈ స్కిల్ టెస్ట్‌లో కూడా తప్పనిసరిగా పాస్ కావాలి. అభ్యర్థులు ఏ క్రీడకు సంబంధించిన సర్టిఫికెట్లు సమర్పించారో, అదే క్రీడలో వారి నైపుణ్యాన్ని క్షేత్రస్థాయిలో పరీక్షిస్తారు. ఈ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు స్పోర్ట్స్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్, ఫిజికల్ డైరెక్టర్లు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) అధికారులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీ అభ్యర్థి క్రీడా నైపుణ్యాన్ని, స్థాయిని అంచనా వేసి అర్హతను నిర్ధార్తుంది. ఈ మేరకు అవసరమైన కార్యాచరణను శాప్ సిద్ధం చేస్తోంది.రాష్ట్రంలోని అన్ని రకాల విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు ఈ కొత్త విధానం వర్తిస్తుంది. ఈ నిర్ణయంతో కేవలం సర్టిఫికెట్లను అడ్డం పెట్టుకుని ఉద్యోగాలు, సీట్లు పొందే అవకాశం ఉండదని, క్షేత్రస్థాయిలో ప్రతిభ ఉన్న వారికే మేలు జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి సంబంధించిన పూర్తిస్థాయి విధివిధానాలతో త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి.ఇతర శాఖల్లోనూ నిబంధనల సవరణఇదే క్రమంలో ప్రభుత్వం పలు ఇతర శాఖల్లోని సర్వీసు నిబంధనలను కూడా సవరించింది. సాంఘిక సంక్షేమ శాఖలో 1996 నాటి సర్వీసు రూల్స్‌ను రాష్ట్రపతి ఉత్తర్వులు-2025కు అనుగుణంగా మార్పులు చేసింది. దీని ప్రకారం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఏఎస్‌డబ్ల్యూవో) పోస్టును గెజిటెడ్ కేటగిరీగా చేర్చారు. అలాగే, వార్డెన్/మేట్రన్ గ్రేడ్-1, గ్రేడ్-2 పోస్టుల పేర్లను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-1, గ్రేడ్-2గా మార్చారు. వీటితో పాటు రవాణా శాఖ సబార్డినేట్ సర్వీసు నిబంధనలు-2009కి కూడా సవరణలు చేశారు. పదోన్నతి పొందాలంటే కింది స్థాయి క్యాడర్‌లో కనీసం రెండేళ్ల సర్వీసు పూర్తి చేసి ఉండాలనే నిబంధనను కొత్తగా చేర్చారు.



# దిల్లీ సర్ ప్రక్రియలో కీలక పరిణామం- ప్రముఖుల వివారాలను ధ్రువీకరించిన ఎన్నికల అధికారులు

**న్యూ ఢిల్లీ :**దిల్లీలోని 'సర్' ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న బీజేపీ అగ్రనేత ఎల్?కే అద్వాణీ, దిల్లీ సీఎం రేఖా గుప్తా, విదేశాంగ మంత్రి జైశంకర్ సహా ఇతర ప్రముఖుల వివరాలను క్షేత్రస్థాయిలో పత్రాల పరిశీలన అనంతరం ధ్రువీకరించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ నోటీసులతో ఎవరి ఓటును కూడా తొలగించలేదని, వీళ్ల పేర్లను తుది ఓటర్ల జాబితాలో చేర్చడానికి రిజర్వ్ చేసినట్లు వెల్లడించారు. నవంబర్ 4న ఓటర్ల తుది అధికారికంగా ప్రచురించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.బూత్ స్థాయి అధికారులు (బీఎల్?వోలు) సహా ఎన్నికల అధికారుల బృందాలు గత కొన్ని రోజులుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నోటీసులు అందుకున్న ఓవర్ల వివరాలు సేకరించారు. వారి నుంచి అభ్యంతరాలపై ఎన్నికల సంఘం నిర్దేశించిన పత్రాలను సేకరించి వివరాలను సరిపోల్చారు. ఈ క్రమంలో దిల్లీలోని ప్రముఖులతోపాటుగా సర్? ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న అనేక మంది ఓటర్ల ధ్రువీకరణ




ప్రక్రియను పూర్తి చేసినట్లు అధికారులు గురువారం వెల్లడించారు. కాగా, ఈ అభ్యంతరాల స్వీకరణకు దిల్లీలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 605 మంది అదనపు సహాయ ఎన్నికల నమోదు అధికారులను (ఏఈఆర్వో) నియమించినట్లు అధికారులు వెల్లడించారు. "నోటీసులు, దావా, అభ్యంతరాలను ఎటువంటి జాప్యం లేకుండా పరిష్కరించేందుకు, ఇప్పటికే పనిచేస్తున్న 297 మంది ఏఈఆర్వోలతో పాటు అదనంగా మరో 605 మంది ఏఈఆర్వోలను నియమించాం" అని దిల్లీ సీఈవో కార్యాలయం ఇప్పటికే ఒక ప్రకటనలో తెలిపింది.ప్రముఖుల పేర్లుదిల్లీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఈసీ ఆగస్టు 31న ముసాయిదా జాబితా ప్రచురించింది. ఈ ముసాయిదా ఓటర్ల జాబితాలో 97 లక్షల మందికి పైగా ఓటర్లు ఉండగా, అందులో సుమారు 33.13 లక్షల మందికి అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇందులో న్యాయవ్యవస్థ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అత్యున్నత పదవులను కలిగి ఉన్నవారు, కళలు, సంస్కృతి, జర్నలిజం, క్రీడలు, ప్రజా సేవలు మొదలైన రంగాలకు చెందిన ప్రముఖుల పేర్లు లేకపోవడంతో వారికి అధికారులు నోటీసులు చేశారు. 2002 ఓటర్ల జాబితాతో వీళ్ల పేర్లు 'అన్‌మ్యాప్డ్ విత్ లాస్ట్ ఎస్ఐఆర్' అని పేర్కొంటూ, ఎన్నికల అధికారులు ఈ నోటీసులు ఇచ్చారు. ఎల్?కే అద్వాణీ, కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్?ఖడ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ సైన్యాధిపతి ఉపేంద్ర ద్వివేది, ఆయన భార్య పేర్లు ?ఉండడం చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రముఖులు కొత్త దిల్లీ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఓటర్లే కావం గమనార్హం.

# ఐఐటీల్లో కలవరపెడుతున్న విద్యార్థుల మరణాలు.. పదేళ్లలో రెట్టింపు



**ముంబై:**ఐఐటీ.. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఒకటి. ఇక్కడ సీటు కోసం విద్యార్థులు ఏళ్ల తరబడి కష్టపడతారు. కానీ అదే క్యాంపస్‌లలో విద్యార్థుల ఆత్మహత్యలు, అసహజ మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2006 నుంచి 2026 సెప్టెంబర్ వరకు ఐఐటీల్లో 171 మంది విద్యార్థులు ఆత్మహత్యలు లేదా అసహజ మరణాలకు గురైనట్లు ఓ లెక్క వెల్లడించింది. 2006 నుంచి 2015 వరకు 51 మరణాలు నమోదయ్యాయి. 2016 నుంచి 2026 సెప్టెంబర్ వరకు ఈ సంఖ్య 120కి చేరింది. ఈ వివరాలను ఐఐటీ కాన్పూర్ పూర్వ విద్యార్థి ధీరజ్ సింగ్ ఆర్టీఐ సమాధానాలు, మీడియా కథనాల ఆధారంగా సేకరించారు.క్యాంపస్‌ల వారీగా చూస్తే ఐఐటీ ఖరగ్‌పూర్‌లో అత్యధికంగా 29 మరణాలు నమోదయ్యాయి. తర్వాత ఐఐటీ మద్రాస్‌లో 26, ఐఐటీ కాన్పూర్‌లో 21 ఉన్నాయి. ఐఐటీ ఢిల్లీలో 17, ఐఐటీ బాంబే, ఐఐటీ గువాహటిలో 14 చొప్పున నమోదయ్యాయి.ఇటీవలి ఐదేళ్లలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా కనిపిస్తోంది. 2021 సెప్టెంబర్ నుంచి 2026 సెప్టెంబర్ వరకు 74 మంది ఐఐటీ విద్యార్థులు ఆత్మహత్యలు లేదా అసహజ మరణాలకు గురైనట్లు లెక్కలు చెబుతున్నాయి. 2022, 2023, 2024లో 14 చొప్పున మరణాలు నమోదయ్యాయి. 2025లో 16కి పెరిగాయి. 2026 సెప్టెంబర్ 18 నాటికే 13 మంది మృతి చెందారు. ఈ లెక్కలు మరణాలకు కారణాలను మాత్రం చెప్పడం లేదు. ఒక్కో ఘటన వెనుక వ్యక్తిగత, చదువు, ఆర్థిక, సామాజిక పరిస్థితులు ఉండొచ్చు. అయినా ఇటీవలి కాలంలో మరణాల సంఖ్య ఎక్కువగా ఉండటం ఐఐటీల్లో విద్యార్థుల సంక్షేమంపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని

## ఒక ప్రధాని జెన్‌జీకి ఓటు హక్కు ఇచ్చారు- మరొకరు దాన్ని లాక్కోవాలని చూస్తున్నారు : మోదీపై కాంగ్రెస్ ఫైర్



**న్యూ ఢిల్లీ :**ఎస్ఐఆర్ ప్రక్రియపై వివాదం నెలకొన్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఒక ప్రధాని (రాజీవ్ గాంధీని ఉద్దేశించి) జెన్‌జీకి ఓటు హక్కు ఇచ్చారని, మరొకరు (మోదీ) దానిని లాక్కోవాలని చూస్తున్నారని మండిపడింది. యువత ఆశలను, ఆకాంక్షలను దెబ్బతీసి వారికి భయపడే ప్రధాని నరేంద్ర మోదీ అని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు."ఇది ఇద్దరు ప్రధానుల కథ. ఒక ప్రధాని (రాజీవ్ గాంధీ) 1988 డిసెంబరులో జరిగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 326ను సవరించి ఓటు హక్కు కనీస వయసును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. ఆయన యువతకు సాధికారత కల్పించిన ప్రధాని. మరో ప్రధాని (నరేంద్ర మోదీని ఉద్దేశించి) జెన్‌జీ ఓటర్లు నమోదు కాకుండా ఉండేందుకు 2024 నుంచి ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణలను (ఎూ=) నిలిపివేశారు. ఈ ప్రధాని యువత ఆశలు, ఆకాంక్షలను నాశనం చేశామని భయపడుతున్నారు. ఒక ప్రధాని జెన్ జీకి ఓటు హక్కు ఇచ్చారు. మరొకరు అక్రమ మార్గాల ద్వారా ఆ ఓటు హక్కును లాక్కోవాలని నిశ్చయించుకున్నారు" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

# 'ఓటు బ్యాంక్ రాజకీయాలపై కాదు- సామాజిక సంస్కరణలపై దృష్టి పెట్టండి'

**న్యూ ఢిల్లీ :**ఓటు బ్యాంకు రాజకీయాలకు బదులుగా సామాజిక సంస్కరణలు, సానుకూల మార్పు లపై దృష్టి సారించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీ కార్యకర్తలకు శుక్రవారం పిలుప ునిచ్చారు. వారణాసి నుంచి వాద్?నగర్? వరకు సాగుతున్న సేవా యాత్ర (మోటార్ సైకిల్ ర్యాలీ)లో పాల్గొంటున్నవారితో వర్చువల్ గా మాట్లాడారు. గత 12 ఏళ్లలో దేశంలోని నగరాలు, గ్రామాల మధ్య అంతరం గణనీ యంగా తగ్గిందని, గ్రామాల్లో మౌలిక సదుపా యాలు ఎంతో మెరుగుపడ్డాయని మోదీ పేర్కొ న్నారు. దేశంలో మహిళల్లో స్వయం సమృద్ధి కూడా పెరిగిందని ఆయన అన్నారు."మహాత్మా గాంధీ జీవితాన్ని పరిశీలిస్తే, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడటం, స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించడంతో పాటు, ఆయన ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా కూడా నిలిచారని మనకు అర్థమవుతుంది. సమాజంలో




ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఎల్లప్పుడూ కృషి చేశారు. కాబట్టి రాజకీయ కార్యకర్తలుగా మనం కూడా ఓటు బ్యాంకుల గురించి ఆలోచించకుండా, సామాజిక సంస్కరణ, సానుకూల మార్పు దిశగా కృషిని కొనసాగించాలి. సమాజానికి సేవ చేసేవారు గౌరవం పొందడానికి అర్హులు" అని మోదీ అన్నారు. అదే సమయంలో ప్రయాగ్‌రాజ్‌లో పారిశుధ్య పనులు చేపట్టిన వారిని ప్రధాన మంత్రి మోదీ ప్రశంసించారు. వారి కృషి వల్ల కుంభమేళా పరిశుభ్రత విషయంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, తద్వారా దేశ గౌరవం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. అందుకే భారత్ గౌరవాన్ని ఇంతగా పెంచిన వారి పాదాలను కడిగి, వారి ఆశీస్సులు పొందాలని తాను భావించినట్లు చెప్పారు. తన వ్యక్తిగత జీవితంలో 'సేవా యాత్ర' చాలా ముఖ్యమైన పాత్ర పోషించిందని, దేశంలో తాను సందర్శించని జిల్లాలు దాదాపు లేవని మోదీ చెప్పారు. చాలా జిల్లాల్లో రాత్రిపూట బస చేసే అవకాశం తనకు లభించిందని చెప్పారు. ప్రతి ప్రయాణం, అందులో పొందిన ప్రతి అనుభవం నేటికీ తనకు గురువులా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయని మోదీ తెలిపారు. ఆ ప్రయాణాలు తనకు ఎంతో నేర్పించాయని అన్నారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారంపై ఈటీవీ భారత్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన మాజీ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఓపీ రావత్

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తీసుకున్న నిర్ణయాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరం తెలిపిన ఉదంతం దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపుతోంది. ఎన్నికల కమిషనర్లు సొంత నిర్ణయాలను ప్రకటించొచ్చా? ఈ విషయంలో ఈసీలకు ఎలాంటి పరిమితులు ఉంటాయి? లాంటి అంశాలపై మాజీ సీఈసీ ఓపీ రావత్ 'ఈటీవీ భారత్' మధ్యప్రదేశ్ బ్యూరో చీఫ్ షిఫాలీ పాండేతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ ఇద్దరు ఈసీలు తమకున్న అధికారాలను సరిగ్గా ఉపయోగించుకోలేదని రావత్ అభిప్రాయపడ్డారు. సీఈసీ తీసుకున్న నిర్ణయాలను తిరగరాసే లేదా రద్దు చేసే పూర్తి అధికారం నిజానికి తమ చేతుల్లోనే ఉందనే విషయం వారికి తెలిస్తే బాగుండేదన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి పది నెలల వ్యవధిలో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, సుఖ్‌బీర్ సింగ్ సంధూలు ఏకంగా 14 అభ్యంతరాలు వ్యక్తం చేసిననట్లు ఓ ప్రముఖ మీడియా సంస్థ కథనాన్ని ప్రచురించింది. అనంతరం ఈ అంశం దేశవ్యాప్తంగా రాజకీయ అలజడికి కారణమైంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘంలో నిర్ణయాలు ఎలా తీసుకుంటారన్న అంశంపై రావత్ స్పష్టతనిచ్చారు. 99 శాతం నిర్ణయాలు



ఏకాభిప్రాయంతోనేఎన్నికల సంఘం లోపల ప్రజాస్వామ్య వాతావరణం ఉంటుందని, దాదాపు 99 శాతం నిర్ణయాలు ఏకాభిప్రాయంతోనే జరుగుతాయని రావత్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘంలో ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరుస్తారని, ఒకరినొకరు అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తారని తెలిపారు. తాను పదవిలో ఉన్న సమయంలో కూడా 99 శాతం నిర్ణయాలు ఏకాభిప్రాయంతోనే తీసుకున్నట్లు గుర్తుచేశారు. ఇలాంటి విభేదాలు తలెత్తే పరిస్థితులు చాలా అరుదుగా, బహుశా పదవీకాలంలో కేవలం ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే జరిగి ఉంటాయని ఆయన వివరించారు. ఈ వ్యవహారంలో ఈసీల వైఖరి చాలా నిర్లక్ష్యంగా ఉందని, బహుశా తమకున్న విస్తృత అధికారాల పరిధి గురించి వారికి సరిగ్గా అవగాహన లేకపోవచ్చునని రావత్ విశ్లేషించారు. ఎన్నికల సంఘం మీటింగ్‌లో ఏం జరిగినా సరే దానిని పూర్తిగా మార్చే అవకాశం ఈసీలకు ఉందన్నారు. నిర్ణయాలను రద్దు చేసే అధికారం వారికి ఉందని, అసమ్మతి వ్యక్తం చేసిన ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ముందు అనేక ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులో ఉన్నాయని రావత్ స్పష్టం చేశారు.ప్రధాన కమిషన్ సమావేశంలోనే వారు తమ అసమ్మతిని గట్టిగా తెలిపి ఉండాల్సిందని, 14 అభ్యంతరాలను పునఃసమీక్ష జరపాలని, పాత నిర్ణయాలను రద్దు చేయాలని డిమాండ్ చేసి ఉండవచ్చని రావత్ పేర్కొన్నారు. కేబినెట్ కార్యదర్శికి లేఖలు రాసే బదులు, వారు తమ అధికారాలను నేరుగా ఉపయోగించుకుంటే బాగుండేదన్నారు.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై క్రిమినల్ దర్యాప్తు చేపట్టండి.



**న్యూఢిల్లీ :** చీఫ్ ఎలక్షన్ కమీషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. సీఈసీ జ్ఞానేశ్‌పై క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేపట్టాలని ఆ పిల్‌లో డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అక్రమ రీతిలో ఓట్లను డిలీట్ చేసినట్లు ఆయనపై ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. సీఈసీ జ్ఞానేశ్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ తన బాధ్యతలను ఉల్లంఘించి నట్లు పిల్‌లో ఆరోపించారు. ఓటర్ల రివిజన్ ప్రక్రియ కోసం అనేక నిర్ణయాలను తమ ఆమోదం లేకుండానే తీసుకున్నట్లు ఇద్దరు ఎన్నికల కమీషనర్లు ఆరోపించిన విషయం తెలిసిందే. అయితే సీఈసీ జ్ఞానేశ్‌పై క్రిమినల్ దర్యాప్తు చేపట్టాలని అడ్వకేట్ శైలేంద్ర మని త్రిపాఠి పిల్ వేశారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం ఆయన ఆ పిల్ దాఖలు చేశారు. సీఈసీ తీసుకున్న నిర్ణయాలు, మార్గదర్శకాలు, సూచనలు, సాఫ్ట్‌వేర్ మార్పులను తక్షణమే రద్దు చేయాలని ఆ పిల్‌లో కోరారు. ఎన్నికల సంఘంలోని ఇతరు ఎన్నికల కమీషనర్ల ఆమోదం లేకుండా కుమార్ తీసుకున్న నిర్ణయాలను కొట్టివేయాలని పిల్‌లో డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియతో సంబంధం ఉన్న అంశాల్లో 14 సార్లు సీఈసీ జ్ఞానేశ్‌ను వ్యతిరేకించినట్లు ఎన్నికల కమీషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి ఆరోపించారు. 1950 నాటి ప్రతినిధుల చట్టంలోని సెక్షన్ 32 ప్రకారం సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రాసిక్యూట్ చేయాలని అడ్వకేట్ త్రిపాఠి తన పిల్‌లో సుప్రీంకోర్టును డిమాండ్ చేశారు.

## ఏఐ భయాందోళనలన్నీ అబద్ధం: డోనాల్డ్ ట్రంప్

**న్యూయార్క్:** కృత్రిమ మేధపై ఇటీవల భయాందోళనలు వ్యక్తం అవుతున్న విషయం తెలిసిందే. ఏఐతో మానవాళి అంతం అవుతుందని కొందరు నిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆ వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఏఐ భద్రత గురించి వస్తున్న భయాలు అన్నీ అబద్ధం అని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ అంశంలో జాగ్రత్తలు తీసుకోవాలని వస్తున్న అభిప్రాయాలను ఆయన విమర్శించారు. ఏఐ పరిశ్రమలో జరుగుతున్న టెక్నాలజీ పరీక్షలను చెక్ చేసేందుకు థార్డ్ పార్టీ అవసరమని ఆంత్రోపిక్ సహ వ్యవస్థాపకుడు జాక్ క్లార్క్ వ్యాఖ్యలు చేయడంతో ట్రంప్ కూడా ఆ అంశంపై స్పందించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీలకు చెందిన పలువురు నిపుణులు కూడా కొన్ని రోజులుగా ఏఐపై భయాందోళనలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ అనుమానాల వల్ల ఏఐ కంపెనీల షేర్లు పడిపోయాయి. సోషల్ మీడియా పోస్టులో ట్రంప్ స్పందిస్తూ.. ఏఐపై గ్లోబల్ వార్నింగ్ స్కామ్ ఉత్తదే అని, ర్యాడికల్ లెఫ్ట్ డెమోక్రాట్లు ఆ వదంతులు వ్యాపింప చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ నకిలీ వార్తల తాను విప్పుతున్నట్లు చెప్పారు. ఇది రష్యా నకిలీ బెదిరింపులు అని కూడా ఆయన అన్నారు.



# చైనా-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలి

**అమెరికా:** అమెరికా పర్యటనలో ఉన్న చైనా అధ్యక్షుడు షీ జిన్‌ప ింగ్ అగ్రరాజ్యంతో తమ దేశ సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాలు సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా పర్యటనలో ఉన్న తనకు ఆతిథ్యం ఇచ్చినందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రథమ మహిళ మెలానియా ట్రంప్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. చైనా-అమెరికా సంబంధాలను ముందుకు నడిపించేందుకు పలు అంశాలపై ఇరు దేశాల నాయకులం ఒక ఉమ్మడి అవగాహనకు వచ్చామని వెల్లడించారు. 'చైనా-అమెరికా స్నేహమనే అందమైన పూలను పెంచుదామని' ఇరు దేశాల బంధం గురించి వ్యాఖ్యానించారు."నా పర్యటన కోసం చేసిన ఏర్పాట్లకు ట్రంప్‌కు కృతజ్ఞతలు. ఈ ఏర్పాట్లలో ప్రతి విషయంలోనూ నిశితమైన శ్రద్ధ కనిపిస్తోంది. ట్రంప్, ఆయన భార్య మెలానియా నన్ను మా సొంత ఇంట్లో ఉన్నట్లుగా భావించేలా చేశారు. ఇరు దేశాల ప్రజల మధ్య స్నేహం గొప్ప



భవిష్యత్తును కలిగి ఉంది. మనం చేతులు కలిపి పరస్పరం ముందుకు సాగుదాం. చైనా, అమెరికా స్నేహ సంబంధాలలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖిద్దాం. ఇరు దేశాల సంబంధాల అభివృద్ధికి మద్దతిచ్చే అమెరికన్లకు శుభాకాంక్షలు. వ్యూహాత్మక స్థిరత్వం ఆధారంగా నిర్మాణాత్మక చైనా-అమెరికా సంబంధాన్ని నిర్మించుకోవడానికి ఇద్దరు నాయకులం అంగీకరించాం. ట్రంప్ ఆహ్వానం మేరకే నేను అమెరికాలో పర్యటించాను. ఇది ద్వైపాక్షిక సంబంధాలలో ఒక ముఖ్యమైన ఘట్టం" అని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తెలిపారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో నిజాయితీతో కూడిన, లోతైన చర్చలు జరిగాయని షీ జిన్‌పింగ్ వివరించారు. పలు అంశాలపై ఇరు దేశాధినేతలం ఉమ్మడి అవగాహనకు వచ్చామని పేర్కొన్నారు. ఇది వ్యూహాత్మక స్థిరత్వంతో కూడిన చైనా-అమెరికా సంబంధానికి కొత్త బలాన్ని చేకూర్చిందని అభిప్రాయపడ్డారు. అలాగే చైనా-అమెరికా సంబంధాలకు కొత్త వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని అందించిందని కొనియాడారు. ఈ సందర్భంగా తన గత బీజింగ్ పర్యటనను గుర్తుచేసుకున్నారు. బీజింగ్‌లో తాను పర్యటించినప్పుడు చైనా ప్రజల ఆతిథ్యం ఎంతో అద్భుతం సాగిందని కొనియాడారు. జిన్‌పింగ్ వాషింగ్టన్ పర్యటన సందర్భంగా అమెరికా కూడా ఆయనకు అదే గౌరవాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

Printed, Published & Owned by Rachakonda Printers & Publication's at P. Mahesh Goud Office address :-Dwaraka nagarRoad no:6 Plot : 101500079 RR dist, Hyderabad TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H. No:- 5-2-396 Venkateshwara colony Saheb nagar Rangareddy 500070 TELANGANA STATE. EDITOR : P. Mahesh Goud 9908 502 602 , PRGI NO:- TGTEL/26/A6429. EMAIL: youvavelugu@gmail.com https://epaper.yuvavelugu.com